నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,17 సెప్టెంబర్ 2024



## వరద బాధితుల కోసం రూ.10వేల చెక్కు అందజేసిన మెకానిక్ సింహాద్రి



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక మేజిస్ట్రేట్ కోర్టు ఎదురుగా గల గ్రేస్ ఎన్ఫీల్డ్ మెకానిక్ కొయ్యన సింహాద్రి విజయవాడ వరద బాధితులకు తన వంతు సహాయంగా రూ.10 వేలు విరాళం ఇచ్చారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చేతికి చెక్కు అందజేశారు.

## పవర్ లిఫ్టింగ్ పోటీల్లో చింతలపూడి యువకుడుకి బంగారు పతకం




**చింతలపూడి, మేజర్‌న్యూస్:** డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో 11వ రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు ఆదివారం జరిగాయి. ఈ పోటీలలో 455 మంది క్రీడాకారులు పాల్గొన్నారని సబ్ జూనియర్ విభాగంలో డీ ఎఫ్ ఎస్ జిమ్ చింతలపూడికి చెందిన 17 వయసు గల కెంగం పవన్ రావు పాల్గోని బంగారు పతకాన్ని సాధించాడు.ఇంకా ఇలాంటి పోటీలకి చింతలపూడి నుంచి ఎంతోమంది రాష్ట్ర, దేశం స్థాయిలకి యువతీ యువకులని తయారు చేసి తీస్కోని వెళతా అని డీ ఎఫ్ ఎస్ జిమ్ కోచ్ దిలీప్ తెలియజేసారు.
ఆరోగ్యానికి కూడా వ్యాయామం చాలా ఉపయోగపడుతుందని. ప్రతి ఒక్కరు వ్యాయామం చేయడం వల్ల వారి ఆరోగ్యం మెరుగుపడుతుందని ఈ సందర్భంగా కోచ్ దిలీప్ తెలిపారు. మెడల్ గెలిచిన పవన్ కు ఈ సందర్భంగా జిమ్ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపారు.

### జగన్ ఐదేళ్ల పాలన ప్రపంచంలో

# ఎనిమిదో వింత

### అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రి రామానాయుడు





**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** ప్రపంచంలో ఏడు వింతలు తెలుసని,ఎనిమిదో వింత గత జగన్ ఐదేళ్ల పాలన తీరే నని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.పాలకొల్లు పట్టణంలో సోమవారం ఆయన వంద పడకల ప్రభుత్వ హాస్పిటల్, బొండాడ వెంకటరాజు గుప్తాయన్టిఆర్ కళాక్షేత్రం,రామగుండం పార్కు, శంభుని చెరువు, స్మశాన వాటిక, గౌడ శెట్టి బలిజ కళ్యాణ మండపం పనులను సంబంధిత అధికారులతో కలసి పరిశీలించి, అధికార్లకు దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగా మంత్రిరామానాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం అయిదు ఏళ్ళపాలనలో రాష్ట్రంతో పాటు పాలకొల్లు నియోజకవర్గం ఇరవై ఏళ్లువెనక్కివెళ్లిందని,అడుగడుగునా విధ్వంసాలు, అభివృద్ధి జీరోగా స్పష్టంగా కనబడుతున్నాయని అన్నారు. ఐదేళ్లలో వంద పడకల హాస్పిటల్, ఎన్టీఆర్ కళాక్షేత్రం,షాదీఖానా,గౌడ శెట్టిబలిజ కళ్యాణ మండపం,ఏపిజే అబ్దుల్‌కలాంపార్క్,రామగుండం పార్కు,మంచి నీటి పథకాలు పనులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం,స్మశాన వాటిక, తదితర వాటికి మెయింటెన్స్ లేక, నిర్మాణాలు జరగక అన్ని గాలికి వదిలేసారన్నారు.పాలకొల్లు వైద్య రంగానికి పెద్దపీట వేసి, ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించే ఉద్దేశంతో 1998 లో ముఖ్యమంత్రి చంద్రబాబు ముప్పయి పడకల హాస్పటల్ నుండి యాభై పడకల హాస్పిటల్ గా అప్ గ్రేడు చేశామన్నారు.2019 లో యాభై పడకల హాస్పటల్ నుంచి వంద పడకలగా అప్ గ్రేడుగా చేస్తూ నాబార్డు సహాయంతో రూ.12.60కోట్లు నిధులు మంజూరు చేయించామని మంత్రి తెలిపారు. యన్టీఆర్ టిడ్కో గృహాలే నాతొలి ప్రాధాన్యత అని, ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు యన్టీఆర్ టిడ్కోరాష్ట్రంలో 8 లక్షలు, పాలకొల్లులో 7,164 మంజూరు చేసి 95శాతంపూర్తి చేసామన్నారు. గత ప్రభుత్వం అయిదు ఏళ్లలో మిగిలిన 5శాతంపూర్తి చేయలేకపోయిందని మంత్రి తెలిపారు. ప్రతి లబ్ధిదారుల మీద ఫ్లాట్‌కు రూ.3.65 లక్షలు చొప్పున రుణం తీసుకుని, ప్రతి లబ్ధిదారునికి ఇరవై ఏళ్ళు కట్టుకునేలా 10లక్షల రుణం నెత్తిమీద పెట్టారని మంత్రి తెలిపారు .పాలకొల్లు టిడ్కో 7,164 గృహాలు మీద రూ 160 కోట్లు రుణం తీసుకుని పక్కదారి మళ్ళించారని, కనీసం అరబస్తా సిమెంటు గాని పనులు జరగలేదని కాని వారి పార్టీ రంగులు మాత్రం వేసుకున్నారని అన్నారు. వచ్చేవారం పురపాలక శాఖ మంత్రి పొంగులేటి నారాయణ పాలకొల్లు టిడ్కోగృహాలకు తీసుకువచ్చి మొత్తం గృహాలను పరిశీలన చేయించి, అధికారులతో రివ్యూ పెట్టించి సాధ్యమైనంత తొందరగా గృహాలకు మిగిలిన బ్యాలన్సు పనులు పూర్తి చేయించి నిరుపేదల స్వంత ఇంటి కలను నిజం చేసి, అందరు చేత గృహ ప్రవేశాలు చేయిస్తామని మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి చైర్మన్ అంగర రామ్మోహన్, ఏపి మెడికల్ కార్పొరేషన్ ఈఈ బి.వి.గిరి, డిఈయం.శ్రీనివాస రెడ్డి, పురపాలక సంఘం కమీషనరు బి.విజయ సారథి, ఆసుపత్రి సూపర్డెంటు డా.ఓ రవికుమార్, నాయకులు జీవి, పెచ్చెట్టి బాబు, ఉన్నమట్ల కబర్ధి, బోణం చినబాబు,పితాని వెంకట్, ధానాని సూర్య ప్రకాశ రావు, కర్నేని గౌరు నాయుడు,శిడగం సురేంద్ర, పొట్నూరి శ్రీనివాస్, చినమిల్లి గణపతి రావు,అంగర చిన్ని,అప్పారి ఉమామహేశ్వర రావు,సచివాలయం ,మున్సిపాలిటీ, హాస్పిటల్ సిబ్బంది, టిడిపి,బిజెపి, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## 6 వాగ్దానాలలో 100 రోజుల్లో 5 అమలు

### – ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఎన్నికల సమయంలో చేసిన 6 వాగ్దానాలలో 5 అమలు చేశామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు. ఎన్డీఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులైన సందర్భంగా ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడుతూ వర్జీనియా పొగాకు రైతులకు 110 కోట్ల లబ్ది,పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 12,500 కోట్లు నిధులు. వందే భారత్ ఎక్స్ ప్రెస్ ఏలూరులో నిలుపుదల.ఏలూరులో జాబ్ మేళా 566 మందికి ఉద్యోగ నియామక పత్రాల అందచేత. పామాయిల్ దిగుమతులపై 27.5శాతం సుంకం విధింపు ద్వారా పామాయిల్ రైతులకు టన్నుకు ధర షుమారు 16,500తో పాటుగా దేశవ్యాప్తంగా వంటనూనె గింజలు పండించే రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు.6వ అంశం త్వరలోనే చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామన్నారు. బాస్మతి రైస్‌తో పాటుగా వివిధ రకాల పంటల ఎగుమతులపై 20 శాతం ఎగుమతి సుంకం విధింపు ప్రక్రియ 2సంవత్సరాలు పడుతుందని, అయితే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కలసి మాట్లాడానని, నీతి ఆయోగ్ సభ్యులతో పలుమార్లు వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడామన్నారు. దానిని మూడు నెలల్లో పూర్తిచేశామన్నారు. జిల్లాలో స్కిల్ సెన్సెస్‌చేస్తామని, రీసెర్చ్ సెంటర్ ను ఢిల్లీలో పెట్టామని, పామాయిల్ రైతులకు ఇంక్యుబేషన్ సెంటర్ తీసుకొస్తామన్నారు. మనకు ఎంతో సహకరిస్తున్న కామర్స్ సెక్రటరీ సునీల్ బర్త్వాల్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు నామీద పెట్టుకున్న ఆశలను నెరవేరుస్తానన్నారు. తదుపరి వేలాదిగా తరలివచ్చిన పామాయిల్ రైతులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. ఎడ్లబండి ప్రతిమను అందించి భారీ గజమాలతో, బొకేలతో సత్కరించారు.

తెలుగుదేశం జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో అవిరళ కృషి చేస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను అభినందించారు. చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ 100 రోజుల పాలన లోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఎంపీని అభినందించారు. పామాయిల్ రైతు సంఘాల నాయకులు ఆచంట సూర్య నారాయణ, బొబ్బా వీరరాఘవ రావు, ఉండవల్లి వెంకట్రావు, వంకినేని రామరాజు క్రాంతికుమార్ రెడ్డి, పెనుమత్స రామరాజు మాట్లాడుతూ పనిచేసే ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, పనిచేసే ఉప ముఖ్య మంత్రిగా పవన్ కళ్యాణ్, పనిచేసే ఎంపీగా పుట్టా మహేష్ కుమార్ ఉండటం ఏలూరు జిల్లా వాసుల అదృష్టం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గంటా మురళీ రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థమాజీచైర్మన్‌జయ్యవరపు శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థుల్లో ఆత్మస్థైర్యానికి కుంగ్ ఫూ దోహదం

**– ఎమ్మెల్యే బడేటి చంటి**



**ఏలూరు, మేజర్ న్యూస్:** విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు కుంగ్ ఫూ ఎంతగానో దోహదపడుతుందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో నూ మాంక్స్ కుంగ్ – ఫూ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుంగ్ – ఫూలో శిక్షణ పొంది, వివిధ విభాగాల్లో ప్రావీణ్యత కనపరచిన విద్యార్థులకు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి కలర్ బెల్ట్‌లు, ప్రశంసాపత్రాలు అందించారు. అనంతరం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా ర్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు కుంగ్ – ఫూ ఎంతగానో ఉపయుక్తమవు తుందన్నారు. ఆదిశగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న నిర్వాహకులను, తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మారంఅను, కుంగ్ ఫూ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె రాజశిఖామణి, మాస్టర్ జీవీ రాఘవ, మహిళా ఇన్‌స్ట్రక్టర్ సరస్వతి రాఘవ, గ్రాండ్ మాస్టర్ శ్రీనివాస్ ప్రభు, జిల్లా అధ్యక్షులు ఎన్ సుబ్రహ్మణ్యం, ప్రసాద్, విద్యార్థులు కార్తికేయ, శ్రీనిధి, గణేష్, టి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త : అధ్యక్షులు చాన్ బాషా




**అగిరిపల్లి, మేజర్ న్యూస్:** ప్రపంచంలో శాంతిపూర్వక మానవ సమాజాన్ని నెలకొల్పేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అని అగిరిపల్లి జామియా మజ్జిద్ కమిటీ అధ్యక్షులు షేక్ చాన్ బాషా అన్నారు. సోమవారం మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు 'మిలాద్ – ఉన్ – నబీ' శుభాకాంక్షలు, ప్రతి ఒక్కరూ సాటివారి పట్ల ప్రేమ, దయ, సౌభ్రాతృత్వ భావనలతో ఉన్నప్పుడే ప్రవక్త కోరుకున్న శాంతియుత సమాజం నెలకొంటుందని,ఆ దిశగా మనందరం కృషి చేద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో జామియా కమిటీ సభ్యులు, గ్రామ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## క్షీరరామలింగేశ్వర దేవస్థానంలో పంచహారతులు



పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీరరామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం శ్రీ స్వామి వారిని పంచహారతలుకు ప్రత్యేకంగా అలంకరణ చేశారు, సాయంత్రం అనేకమంది భక్తులు పాల్గొని ఈ పంచ హారతులు కనులారా వీక్షించారు, ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు, దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు 500 మందికి అన్నదానం చేశారు,కార్య నిర్వాహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు పర్యవేక్షణ లో జరిగింది,

### నేటి నుండి అక్టోబర్ 1 వరకు

# స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు

### అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ భారత్ దివస్



**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లాలో ఈ నెల 17 నుండి అక్టోబర్ 1 వరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.దేశ వ్యాప్తంగా మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 17 నుండి అక్టోబర్ 1 వరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు జరుగుతాయని, అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ దివాస్ గా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. స్వభావ్ స్వచ్ఛత–సంస్కార్ స్వచ్ఛత అను నినాదంతో ఈ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల17న ప్రారంభోత్సవం ఉంటుందని, 18 నుండి అక్టోబర్ 1వరకు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛతాహి భగీదరిలో భాగంగా తల్లి పేరుతో ఒక మొక్కను నాటడం,మెప్మా, డ్వాక్రా, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో స్థానిక స్వచ్ఛతా కార్యక్రమాలపైఅవగాహనాకార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, పార్క్ లలో గ్రామలో సెల్ఫీ పాయింట్ లను ఏర్పాటు చేయడం, సాలిడ్ వేస్ట్ భవనాలకు పెయింటింగ్ చేయడం,అన్ని విద్యా సంస్థలలో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించడంస్వచ్ఛపంచాయత్,వార్డులలో పోటీలు నిర్వహించడం ర్యాలీలు,మానవహారం నిర్వహించడం తదితరకార్యక్రమాలు జరుగుతాయన్నారు. విద్యార్థులు తయారుచేసిన వస్తువులను గాంధీ జయంతి రోజున ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి ఆకర్షణీయమైన వస్తువులను తయారు చేసినవారికి నగదుబహుమతులు అందిస్తామన్నారు. సంపూర్ణ స్వచ్ఛతా – స్వచ్ఛతా లక్షిత్ కార్యక్రమంలో భాగంగా నీటి నిల్వలు ఉన్న చోట్లను గుర్తించి బ్లీచింగ్ చల్లడం,ఘనవ్యర్థాలనుతరలించడం, పార్కుల, డ్రైనేజ్, రహదారుల, విద్యా సంస్థల , వాణిజ్య సముదాయాల క్లీనింగ్, పబ్లిక్ స్థలాల్లో సుందరీకరణతదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.సఫాయి మిత్ర సురక్ష శివిర్ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యసేవలు, పారిశుధ్య పని వారిని గుర్తించి పిపిఈ కిట్లను అందించడం, ప్రభుత్వ పథకాలను అందించడం,లబ్దిదారుని ఆయా పథకాలకు మాపింగ్ చేయడం, మొబైల్ హెల్త్‌క్యాంపుల నిర్వహణ, సఫాయి మిత్రలకు ఆరోగ్య అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బాలల సురక్షా కార్యక్రమాలు, వాక్సినేషన్ డ్రైవ్, పోషకాహార పంపిణీ, హెల్త్ ఇన్సురెన్సు నమోదుకు సహకారం,స్కిల్ డెవలప్మెంట్‌వర్క్‌షాప్స్ , చివరిగా సన్మాన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమాలు మూడు రకాలుగా అన్ని మండల కేంద్రాల్లో, మున్సిపాలిటీలలో, నియోజకవర్గం పరిధిలో జరుగుతాయని, ప్రజా ప్రతినిధులు కూడాపాల్గొనేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.

# ప్రజాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కృషి

### ఎమ్మెల్యే చింతమనేని



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి,ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇటీవల వంద రోజులు పూర్తి చేసుకుందని, గత 5 ఏళ్ళ వైసిపి పాలనలో ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన ఎన్నో గ్రామ సమస్యలను ఈ వంద రోజుల్లో పరిష్కరించి ప్రజలకు అండగా నిలిచామని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చేపట్టిన మీకోసం – మీ చింతమనేని కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించిందని, గ్రామ సమస్యలను ప్రజల సమక్షంలోనే పరిష్కారం చూపిస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక ఫించన్లు మంజూరు చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, బిజెపి నాయకుల అధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని ఆయన అన్నారు.సోమవారం ఉదయం దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ని పలువురు కూటమి నాయకులు,ప్రజలు కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈకార్యక్రమంలో కొందరు అధికారులు, నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## చట్టవిరుద్ధంగా ఆలయ నిర్మాణం

**– స్థానిక అధికారుల నిర్లక్ష్యం**
**– కొప్పర్తి దంపతుల ఆరోపణ**



**భీమవరం,మేజర్‌న్యూస్:** భీమవరం మండలం గూట్లపా డుకు చెందిన కొప్పర్తి సుబ్రహ్మ ణ్యేశ్వర రావు, మణిరత్నమాల దంపతులు చెరువుగట్టుపై అను మతులు లేకుండా జరుగుతున్న ఆలయ నిర్మాణంపై ఆవేదన వ్యక్తం చేశారు. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ, స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని వారు పేర్కొన్నారు.వారు తెలిపిన వివరాల ప్రకారం, తమ ఇంటి సమీపంలో ఉన్న పంచాయతీ చెరువుగట్టుపై అనుమతులు లేకుండా అమ్మవారి ఆలయం నిర్మాణం చేపడుతు న్నారు. నాలుగు నెలలుగా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తూ వచ్చినప్పటికీ, సమస్యను పరిష్కరించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు.ఇంతకుముందు,వారు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహూల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఉదయ బాస్కర్, డీపీవో విక్టర్ వంటి అధికారులను కలిసి ఫిర్యాదు చేసినప్పటికీ, నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతున్నాయని తెలిపారు. హైకోర్టులో కూడా పిటిషన్ వేశామని, కేసు విచారణలో ఉన్నప్పటికీ, చెరువుగట్టుపై ఆలయ నిర్మాణం ఆగడం లేదని వారు పేర్కొన్నారు. చెరువు గట్టుపై 100 ఏళ్ల వృద్ధ వృక్షం కూడా అనుమతులు లేకుండా తొలగించారని, నిబంధనలను ఉల్లంఘిస్తూ ఆలయ నిర్మాణం జరుగుతుండటంపై విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా, జిల్లా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసుల ఫ్లాగ్ మార్చ్





**ఏలూరు,మేజర్‌న్యూస్:** మిలాద్ ఉన్‌నబీ పర్వదినం,వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏలూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరు డిఎస్పీ శ్రీ డి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ వైవి రమణ,3టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు,ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ, ఏలూరు సిసిఎస్ ఇన్స్పెక్టర్ సిహెచ్ మురళీకృష్ణ , ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది మహిళా సిబ్బందితో కలిసి ఏలూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏలూరు డిఎస్పి మాట్లా డుతూ ప్రజలు మతసామరస్యాన్ని పెంపొందించుకుంటూ వారి వారి మత ర్యాలీలను నిర్వహించుకోవాలని, ఎదుట మతం పట్ల ఎటువంటి ద్వేష భావం లేకుండా ఎటువంటి వ్యాఖ్యానాలు చేయకుండా పండగలను నిర్వహించుకోవాలని కోరారు.వినాయక నిమజ్జనం చేసే ప్రాంతాలలో రక్షణ కొరకు బారికేడు లను ఏర్పాటు చేసినట్లు,నిమజ్జనం చేసే సమయాలలో చిన్న పిల్లలను ర్యాలీలో పాల్గొనకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని డీఎస్పీ సూచించారు.పట్టణంలో ఎటువంటి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా రహదారులలో వాహనాలను మళ్లించినట్లు, ఊరేగింపులలో బాణసంచాను కాల్చరాదని, ఊరేగింపులలో అశ్లీల నృత్యాలను అను మతించరు అని,ప్రశాం తమైన వాతావరణంలో పండగలను జరుపుకొనుటకు పోలీసు వారు విధించే ఆంక్షలు ప్రతి ఒక్కరూ పాటించి పోలీసు వారికి సహకరించాలని ఏలూరు డిఎస్పిడి.శ్రావణ్ కుమార్ తెలియ చేశారు.

# శ్రీ మావుళ్ళమ్మ ఆలయంలో అఖండ అన్న సమారాధన

- వినాయక చవితి సందర్భంగా 10 వేల మందికి అన్నదానం



**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం ఇలవేల్పు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా అఖండ అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జనసేన ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ప్రారంభిం చారు.ఈ సందర్భంగా 10వేలమంది భక్తులకు అన్నదానం నిర్వహించారు .టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ళనాగేశ్వరరావు, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వరద బాధితులకు విరాళాల సేకరణ

**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :**విజయవాడ వరద బాధితుల సహాయార్థం



విజయవాడలో వరదలకు నిలువనీడ లేకుండా ముంపుకు గురై అనేకమంది నిరాశ్రయులై జీవిస్తున్న విధానాన్ని చూసి తట్టుకోలేక మేము ముందుకు వస్తామని వెలగలేరు శ్రీ సంఘమిత్ర స్కూల్ తరపునుండి కుక్కల లాస్య శ్రీ, అదేవిధంగా మిగతా స్టూడెంట్స్ ముందుకు వచ్చి మార్టేరులో వరద బాధితులకు సహాయం చేయాలని ప్రతి ఒక్కరిని అడిగి విరాళాలు సేకరించారు.వాటిని స్కూల్ యాజమాన్యానికి అందజేశారు. ఈ విరాళాలను విజయవాడ వరద బాధితుల సహాయార్థం ప్రభుత్వానికి అందజేస్తామని స్కూల్ యాజమాన్యం వారు తెలిపారు

# ఇరవై రోజుల వ్యవధిలో జాతీయ,జిల్లా,
# డివిజన్ స్థాయి ఉద్దండులను కోల్పోయిన సిపిఎం






**నర్సాపురం,మేజర్‌న్యూస్:** ఉద్యమాలే ఊపిరిగా, ప్రజా సమస్యలే ఆయుధంగా పనిచేసే సిపిఎం పార్టీకి20 రోజుల వ్యవధిలో తీవ్రమైన నష్టం జరిగింది. ఆగస్టు నెల 23 నుండి సెప్టెంబర్ 11లోపు వివిధ స్థాయిల్లో పార్టీ కోసం అంకితభావంతో పని చేసిన నాయకులను ఆ పార్టీ కోల్పోయింది. సిపిఎం పార్టీలో వ్యక్తి పూజ లేకుండా సిద్ధాంతం పైనే ఆధారపడి ప్రజా సమస్యల కోసం పని చేస్తూ ఉంటుంది.ఆ పార్టీ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ సభ్యులుగా, విద్యార్థి ఉద్యమ నాయకుడిగా పనిచేసిన సీతారామ్ ఏచూరి అనారోగ్యంతో ఈనెల 12న మరణించారు. ఉపాధ్యాయ వృత్తిని వదిలి డివిజన్లో పార్టీ అభివృద్ధి కోసం డివిజన్ కార్యదర్శిగా, రైతు సంఘం నాయకుడిగా పనిచేసిన వలవల శ్రీరామ మూర్తి ఆగస్టు 23నమరణించారు.జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ అంటే అందరికీ గుర్తుకు వచ్చే రుద్రరాజు సత్య నారాయణరాజు (ఆర్‌యస్)ఈనెల 12న అనారోగ్యంతో మృతి చెందారు. నరసాపురం మాజీ ఎమ్మెల్యేగా ఆయన కొంతకాలం పనిచేశారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా, జిల్లా కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పాటు ప్రజా సమస్యలపై ఆర్ఎస్ పని చేశారు. నర్సాపురం పట్టణంలో చిన్ననాటి నుండి ఎర్రజెండా చేత పట్టుకుని కార్మికులు, రైతులు తదితరుల సమస్యల కోసం పనిచేసిన పొన్నాడ రాము (బాబాయ్)ఆరు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. ఇలా వరుసగా ఢిల్లీ నుండి నర్సాపురం వరకు పార్టీ కోసం, పార్టీ అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల కోసం పనిచేసిన వారు మరణించడంసిపిఎం పార్టీ శ్రేణులు కలత చెందుతున్నాయి.

జాతీయస్థాయిలో పార్టీకి నిర్దేశం చేస్తూ, పార్టీ భవిష్యత్‌కార్యాచరణను రూపొందించడంలో కీలకంగా ఉండే వ్యక్తి సీతారామ్ ఏచూరి, ఎర్రజెండా ఊపిరిగా అనారోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా పనిచేసిన రుద్రరాజు సత్యనారాయణ రాజు,వలవల శ్రీరామూర్తి, పొన్నాడ రాము లాంటినాయకులను చూడటం కష్ట సాధ్య మైన పని అని ఆ పార్టీవర్గాలు చెబుతున్నాయి. ఎన్ని కష్టాలు వచ్చినా, ఎన్ని బెదిరింపులు వచ్చినా చెక్కు చెదరకుండా, ప్రలోభాలకులోను కాకుండా ఎర్రజెండా ప్రాణముగా బతికిన ఇటువంటి నాయకులను కోల్పోవడం పార్టీకి తీరని నష్టమని ఆపార్టీ వర్గాలు చెప్తున్నాయి.

## కంపోస్ట్ యార్డ్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నాయకర్



**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్:**మండలంలోని రస్తుంబాద గ్రామం, మండావారి గరువు లో కంపోస్ట్ యార్డ్ కోసం ప్రతిపాదించిన స్థలాన్ని సోమవారం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కంపోస్ట్ యార్డ్ ను తమ గ్రామంలో ఏర్పాటు చేస్తే ఏర్పడే ఇబ్బందులను గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం గ్రామస్థులతో ఆయన మాట్లాడుతూ, ఎవరూ ఆందోళన చెందవద్దని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని,ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళతానని అన్నారు. ప్రజలందరి సహకారంతో త్వరలో ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బందెల భారతి, రవీంద్ర, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, పులి భుజంగరావు, వాతాడి కనకరాజు, వట్టిప్రోలు సతీష్, గన్నాబత్తుల దుర్గాప్రసాద్, గ్రంధి నాని, కందులపాటి బాలాజీ, మండావారి గరువు గ్రామస్థులు, జనసేనపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా గణపతి నిమజ్జన కార్యక్రమాలు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని వాడవాడలా గణపతి నవరాత్రులను ఎంతో భక్తిప్రవర్తలతో తొమ్మిది రోజులు పూజలు నిర్వహించి తొమ్మిదవ రోజు గణనాధుని నిమజ్జనా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ఆశ్రమ కూడలిలో లక్ష్మీ గణపతి నిమర్జనం కార్యక్రమాన్ని, హై స్కూల్ వద్ద గణనాధుని నిమజ్జనం కార్యక్రమాన్ని, అలాగే తిమ్మాపురం గ్రామంలో వాటర్ ట్యాంక్ వద్ద ఏర్పాటుచేసిన గణనాధుని నిమజ్జనా కార్యక్రమాన్ని గ్రామంలోని పురవీధులలో ముందుగా విశేష పూలమాలికలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంపై గణనాధుని విగ్రహాలు ఉంచి పూజలు అనంతరం గ్రామ పురవీధులలో చిత్ర విచిత్ర వేషాలతో, డీజే సౌండ్ సౌండ్ సిస్టం, కుర్ర కారు కేరింతలతో, అంగరంగ వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గంట కోటి, ఘంటా లక్ష్మణ్, తుంపాటి పద్మ వరప్రసాద్, ఘంటా అచ్యుత్రామయ్య, ఆచంట నాని, ఆచంట సురేష్, సాయినాథ్ రామకృష్ణ, వాళ్ల రామ్మోహన్,కంచు రాహుల్, ఘంటా గాంధీ, గంగాధర్, మోహన్ బాబా,ఘంటా అజయ్, మనుబోలు అరుణ, పాకనాటి శేషు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నాయుడుకు సత్కారం



**నర్సాపురం, మేజర్‌న్యూస్ :** స్థానికరాయపేటలో వేంచేసియున్న శ్రీ పుంతల ముసలమ్మ,సీతలమాత అమ్మవారి ఆలయం వద్ద రాయపేట రాజ యువత ఆధ్వర్యంలో శ్రీ సంకట హరగణపతి నవరాత్రి ఉత్సవములు సందర్భముగా అన్నసమారాధన నిర్వహించారు. సోమవారం జరిగిన ఈకార్యక్రమమునకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడుని రాయపేట రాయల్ యూత్ శ్రీ పుంతలలో ముసలమ్మ సీతలమాత అమ్మవారి ఆలయ కమిటీ వారు ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, నాయుడు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యా గణపతి ఆలయం గణపతి నిమజ్జనం



**పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :** మార్టేరు గ్రామంలో కాలవ గట్టు వీధిలో వేంచేసి ఉన్న శ్రీవిద్యాగణపతి ఆలయంగణపతినిమజ్జనం కార్యక్రమం సోమవారం ఘనంగా చేయడం జరిగినది అందులో వేలాదిమంది భక్తులు పాల్గొనికార్యక్రమాన్ని విజయవంతం చేసినారు అని విద్యా కమిటీ ఆలయ కమిటీ తెలిపింది.వచ్చే ఆదివారం 22 వ తేదిన భారీ అన్న సమారాధన జరుగును అని కమిటీ సభ్యులు అయ్యిన కొవ్వూరి బ్రహ్మేశ్ రెడ్డి తెలిపారు.

## ఎంబర్ మన్నార్ దేవస్థానంలో పవిత్ర ఉత్సవాలు



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన ఎంబర్ మన్నారు స్వామిదేవస్థానంలో పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నారు. సోమవారంనంద్యాల జిల్లా అహోబిలంకు చెందిన రంగా రావు బృందంచే పవిత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ వంశపారంపర్య చైర్మన్ పుప్పాలవెంకటకృష్ణారావు సత్కరించారు.ఈకార్యక్రమంవేద పండితులు వెంకటాచార్యులచే నిర్వహించ బడింది. ఈవో చాగంటి సురేష్ నాయుడు, సిబ్బంది తంగేళ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తోటి వారికి సాయం.. ఆదర్శం.. అభినందనీయం

**జాగృతి విద్య సంస్థపై పలువురు ప్రశంసల జల్లు**



**కైకలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక కైకలూరు పట్టణంలో జాగృతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొల్లేరులంక గ్రామాలు జల దిగ్బంధనలో చిక్కుకున్నాయి ఆయా గ్రామాల ప్రజలు రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాగృతి విద్యాసంస్థ తమవంతుసాయంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు యాజమాన్యం సంయుక్తంగా కైకలూరు మండలం దానగుడెం గ్రామంలో స్వయంగా సందర్శించి 12 రకాల కూరగాయలు 600 కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాగృతి విద్యాసంస్థ అధినేత పానేం జయ కిషోర్ మాట్లాడుతూ నిత్యం మాతో అనుబంధాన్ని పంచుకుంటున్నా లంక గ్రామాల ప్రజల పరిస్థితి ఎంతో దయనీయమైన స్థితిలో ఉందని, దాదాపు కొన్ని రోజుల నుండి గ్రామాల ప్రజలకు జనజీవనం స్తంభించిన నేపథ్యంలో అక్కడ ఉన్న పరిస్థితి దృష్ట్యా తమ వంతు సాయం అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వీరబత్తిన సుధా, జక్కుల విజయ్ కుమార్, స్కూల్ కరస్పాండెంట్ జయ కిషోర్ బాబు, డైరెక్టర్ కిరణ్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు, ప్రసాద్, సతీష్, ఝాన్సీ, శ్యామల, బంగారు, లక్ష్మి,సత్యవతి,విద్యార్థులుఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి సహకారం




ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరు నగరంలో ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతున్న రామచంద్రరావు పేట శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని ఎమ్మెల్యే బడేటి చంటి భరోసా ఇచ్చారు. దాతల సహకారంతో దినదినాభివృద్ధి చెందుతున్న ఈ ఆలయాన్ని త్వరలో కొలువుదీరనున్న నూతన పాలక మండలి మరింత అభివృద్ధి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఆలయంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో ఎమ్మెల్యే బడేటి చంటి,మేయర్ దంపతులు షేక్ నూర్జహాన్, ఎస్సెమ్మార్ పెదబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఏలూరు రామచంద్రరావు పేటలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో 23వ వార్షిక పవిత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.తొలుత వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రముఖ వ్యాపార వేత్త దేవినేని వెంకటేశ్వర్ కుమార్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 8 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఉత్తర సింహద్వారాన్ని ఎమ్మెల్యే దంపతులు ప్రారంభించారు. అనంతరం వారిరువురూ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.పవిత్రోత్సవాలను తిలకించారు.ఆలయ ప్రధానార్చకులు కిళాంబి మారుతీ శ్రీనివాస రామానుజా చార్యులు, అర్చకులు కోసూరి సత్యనారాయణాచార్యులు, వేద పండితులు యనమండ్ర వెంకట రవిప్రకాష్ శర్మ, కిళాంబి వెంకట పవన్ కృష్ణమాచార్యులు తదితరులు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం అర్చకులు, ఆలయ ప్రముఖులు ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులను దుశ్శాలువా మెమెంటోతో సన్మానించారు. అలాగే మేయర్ షేక్ నూర్జహాన్, కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృపా కటాక్షాలు ఏలూరు నగర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. దాత దేవినేని వెంకటేశ్వర కుమార్‌ను ఈసందర్భంగా ఆయన అభినందించారు.నగర మేయర్ షేక్‌నూర్జహాన్ మాట్లాడుతూ పవిత్రోత్సవాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖులు పాలడుగు రాజేంద్రప్రసాద్, పాలడుగు రమాదేవి దంపతులు, ఈతకోట శ్రీనివాసరావు,నల్లా కాశీ విశ్వేశ్వరరావు, సంబంగి జగదీష్, మాజీ చైర్మన్ తోలేటి శ్రీనివాస్, కలగర కిషోర్, కోటి, మాగంటి హేమ, జంపా సూర్యనారాయణ, భోగరాజు ప్రసాద్, దేవినేని సృజన్ చౌదరి, దేవినేని జ్ఞానదీప్, ఆలయ ఈవో నాగం సన్యాసిరావు, పలువురు కార్పొరేటర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం



భీమవరం,మేజర్‌న్యూస్:జమాతే ఇస్లామీ హింద్ భీమవరం శాఖ ఆధ్వర్యంలో మీలాదున్నబీని పురస్కరించుకొని ఆత్మీయ సమావేశాన్ని స్థానిక అంకాలఅకాడమీలో నిర్వహించడంజరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు రామాంజనేయులు(అంజిబాబు)ముఖ్యఅతిథిగా, జమాతే ఇస్లామీ హింద్‌రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ రఫీఖ్ ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ కులాలు వేరైనా, మతాలు వేరైనా మనమంతా భారతీయులమని, మనమంతా ఎప్పటికీ కలిసి ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరు కూడా, ముఖ్యంగా ముస్లిం సోదర సోదరీమణులు విద్యాపరంగా అభివృద్ధి చెందాలని, ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగాలను పొందాలని లేదా మంచి వ్యాపారస్తులుగా స్థిరపడాలని అన్నారు. ఎవరైనా ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకోలేకపోతే తాను వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేసి, వారు ఉన్నతచదువులు చదివేలా కృషి చేస్తానని ప్రకటించారు.తదనంతరం జమాత్ ఇస్లామీ హింద్,రాష్ట్రఅధ్యక్షులు, మహమ్మద్ రఫీఖ్ ముఖ్య ప్రసంగంలో భాగంగా మాట్లాడుతూ మీలా దున్నబి అంటే ప్రవక్త పుట్టినరోజు అని, అయితే మొహమ్మద్ ప్రవక్త ముస్లింల కొరకు మాత్రమే కాకుండా సర్వమానవాళికి రుజుమార్గం చూపేందుకు పుట్టారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫరహాన్ , సమస్త సభ్యులు మహబూబ్బాషా ఇంతియాజ్, జానీ,అస్కరి,ఎస్ఐఓ పట్టణ అధ్యక్షుడు ఎండి అమీన్, జమాత్, ఎస్ఐఓ కార్యకర్తలు, అన్ని మతాలకు చెందిన సుమారు 300 మందిపాల్గొన్నారు.

# కోడి వ్యర్థాల లారీ సీజ్ : కేసు నమోదు



భీమడోలు,మేజర్‌న్యూస్: అంబరుపేట రెవెన్యూ గ్రామ పరిధిలో సోమవారం నిర్వహించిన దాడులలో కోడి మాంసం వ్యర్థాలను చేపల మేతగా అక్రమ రవాణా చేస్తున్న వాహనాన్ని సీజ్ చేసి పలువురుపై కేసులను నమోదు చేసినట్లు ఎస్సై వై. సుధాకర్ తెలిపారు.కోడి మాంసం వ్యర్థాలు చేపల మేతగా తరలిస్తున్నట్టు ముందస్తు సమాచారం పోలీసులకు చేరింది.ఈ నేపథ్యంలో భీమడోలు పోలీసులు, రెవెన్యూ, మత్స్యశాఖ అధికారులు సంయుక్తంగా ఒక టీంగా ఏర్పడి అంబర్పేట వద్ద తనిఖీలను నిర్వహించారు. ఈ నేపథ్యంలో నాలుగు టన్నుల కోడి మాంసం వ్యర్థాలను ఆ ప్రాంతంలోని చేపల చెరువుకు మేతగా తరలిస్తున్న రవాణా వాహనాన్ని పట్టుకున్నారు. భీమడోలు ఎస్సై తెలిపిన వివరాల మేరకు విజయవాడకు చెందిన కమిలి సాంబశివరావు ఆ ప్రాంతం నుంచి అంబరుపేటకు బొలెరో వాహనంలో కోడి మాంసంవ్యర్థాలను అక్రమ రవాణా చేస్తున్నారు. తనిఖీలలో పోలీసులకు పట్టుబడ్డారు. పోలీసులు చేపల చెరువు యజమాని ముంగర వినాయక్ తో పాటు ఈ కార్యక్రమంలో మధ్యవర్తిగా వ్యవహరించిన తోకలపల్లి గ్రామానికి చెందిన భలే వెంకట సుబ్బరాజు,రవాణా వాహన డ్రైవర్ పై కేసు నమోదు చేశారు. డ్రైవర్ తో పాటు రవాణా వాహనంలో ఉన్న ఇతరులపై సైతం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# కైకలూరు జాగృతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వితరణ

6లంక గ్రామాలలో 500 కుటుంబాలకు సహాయం



మండవల్లి,మేజర్ న్యూస్:కొల్లేరులో వరద నీరుపొంగి, లంక గ్రామాలు నీట మునిగిన విషయం విదితమే.మునిగిన లంక గ్రామాలలో మణు గులూరు, కొవ్వడలంక, నందిగమలంక, శ్రీరాంనగర్, ఆనందపురం,తక్కెళ్లపాడు ఇలా చాలా లంక గ్రామాలు ఉన్నాయి. ఐతే, కైకలూరుకి చెందిన జాగృతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్ పానం జై కిషోర్ బాబు తమ స్కూల్‌లో పనిచేసే ఉపాధ్యాయులుతో కలిసి,ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని పిల్లలకు పాఠాలు చెప్పడమే కాకుండా ఆచరించి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. లంక గ్రామాలలో వరదకుఅంతా నష్టపోయి,తినడానికి కూడా లేక ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు తమవంతు సహాయంగా 11రకాల కూరగాయలను అందించారు. సుమారుగా 500 కుటుంబాలకు సహాయం అందించారు .ప్రైవేటు స్కూల్ అంటేనే ఫీజులు వసూలు చేస్తాయి అనే అపవాదును తొలగిస్తూ, స్వచ్ఛందంగా సహాయం అందిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని సహాయం పొందిన అనేక గ్రామాల ప్రజలు తమదైన శైలిలో మెచ్చుకుంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎమ్మెల్యే మద్దిపాటికి
# శ్రీ విశ్వకర్మ యజ్ఞ ఆహ్వాన పత్రిక



**ద్వారకాతిరుమల మేజర్‌న్యూస్:** స్థానిక ఆళ్వార్ కథనం నందు 17వ తేదీ ఉదయం శ్రీవిశ్వకర్మ యజ్ఞ 6వ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం ఉదయం నల్లజర్ల పార్టీ ఆఫీసులో మండల అధ్యక్షులు లంక సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉదయం 9 గంటలకు శ్రీవిఘ్నేశ్వర పూజ, శ్రీగాయత్రి విశ్వకర్మ పూజ, 10 గంటలకు జెండా ఆవిష్కరణ, 11:30 గంటలకు మహా భగవానుని మహాప్రసాద నివేదన,12 గంటలకు అన్న సమారాధన, మధ్యాహ్నం 2 గంటలకు గ్రామోత్సవము అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు మండలవిశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో మండల విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘ సభ్యులు, మండల టిడిపినాయకులు మటపర్తి రూపేష్‌కుమార్ బద్రి ఉన్నారు.

## వరద బాధితులకు వంట సామాగ్రి పంపిణీ చేసిన ఏటిపి యూనియన్



బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:వరద మిగిల్చిన కష్టం అంతా ఇంతా కాదని,ఆపదలో ఉన్న వారినిమానవత్వంతో ఆదుకోవాలని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జలగం రాంబాబు, గౌరవ అధ్యక్షులు తెల్లం రాములు తెలిపారు.వరదకారణంగా నష్టపోయిన వేలేరుపాడు మండలం కమ్మరిగూడెంగ్రామంలోని220 కుటుంబాలకు, అల్లూరినగర్ గ్రామంలోని 35 కుటుంబాలకు ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్( ఏటీఏ), ఆదివాసి హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ వివిధ సంఘాల ఆధ్వర్యంలో బాధితులకు సోమవారం వంట సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జలగం రాంబాబు, తెల్లం రాములు మాట్లాడుతూ ఈ విపత్తు కలిగించిన నష్టం పూడ్చలేనిదని బాధిత కుటుంబాలకు అని రకాల సహాయ సహకారాలు అందించుటకు సంఘం తరుపున కృషి చేస్తామని తెలియజేశారు. కష్టకాలంలో ఆదుకున్నందుకు బాధితులు ఉపాధ్యాయ,హెల్త్ ఎంప్లాయిస్ వివిధ సంఘాలకు కృతజ్ఞతలు తెలియజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ,జిల్లా అధ్యక్ష–ప్రధాన కార్యదర్శులు సోడెం రాజు, సరియం నాగేశ్వర రావు ,మండల నాయకులు చిర్రి దేవరాజు, పైదా సురేష్, పాయం రమేష్ ,కూరం రమేష్, బంధం వీరబాబు ,తెల్లం గంగరాజు,పూరెం సీతారాం, సోడెం వెంకట నారాయణ ,తుర్సం వినోద్ ,ఇరపా సూర్యచంద్రం ,కంగాల రామకృష్ణ ,కుంజా వెంకటేశ్వరరావు ,తెల్లం వెంకటేశ్వరరావు,, జలగం రాజేష్ మరియు ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కార్యదర్శి తెల్లం లక్ష్మణ్ గారు,పద్దం రమేష్, ఆదివాసి మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు సున్నం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ పెట్రోల్ బంకుకు ఎస్‌పి శంకుస్థాపన



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు అమీనా పేట వద్ద గల పోలీస్ కళ్యాణ మండపంకు సమీపంలో పోలీస్ క్వార్టర్స్‌కు ఎదురుగా భారత్ పెట్రోల్ పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకు,భవన నిర్మాణమునకు సోమవారం శంకుస్థా పనచేసిన జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ భవన నిర్మాణం డిజైన్ లను, నిర్మాణ పనులను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీగ మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆద్వర్యములో ఏలూరు ప్రజానీకానికి స్వచ్ఛమైన, సరి అయిన కొలతలు ప్రామాణికత కలిగినటు వంటి పెట్రోల్ డీజిల్ ను అందించడం కొరకు పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకును స్థాపించుట కొరకు శంకుస్థాపన చేసినట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమమునకు ఇన్చార్జి అదనపు ఎస్పీ అడ్మిన్ ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎన్.ఎస్.ఎస్. శేఖర్ ఏలూరు డిఎస్పీడిశ్రావణ్ కుమార్ ఏఆర్‌డిఎస్ పిశ్రీహరి రావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు,ఏ.ఆర్. ఆర్.ఐ పవన్ కుమార్ ఏలూరు 2టౌన్ ఇన్స్పెక్టర్ వైవి రమణ ఏలూరు 3టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు,ప్రసాద్ రాజవాడే టెర్రటరీ మేనేజర్ భారత్ పెట్రోలింగ్, విజయవాడ ఇంజనీరింగ్ ఆఫీసర్ పుల్లారి ఆచార్య ,ఏలూరు సేల్స్‌ఆఫీసర్‌బొడ్డు సూర్య,కాంట్రాక్టర్ వి.శ్రీమన్నారాయణ,భారత్ పెట్రోలియం సంస్థ ఉద్యోగులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు